RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 51 ISSUE NO : 51 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, ఆగస్టు, 9, 2025 Saturday, August, 9, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో..

## వెనక్కి తగ్గిన సుప్రీంకోర్టు

ఢిల్లీ,: హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టు కు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులనుఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది.



అప్పటివరకూ భారత్‌తో

## చర్చలు ఉండవు

ట్రంప్ మరో సంచలన ప్రకటన

వాషింగ్టన్ : భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి.



ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు

చైనా పర్యటనకు

## మోడీ..

న్యూఢిల్లీ, : భారత్ మంచితనాన్ని ఆసరాగా చేసుకుని పన్నుల పేరుతో బెదిరిస్తున్న ట్రంప్‌కు షాకిచ్చిందేకు ప్రధాని మోదీ రెడీ అయ్యారు. ఇప్పటికే రష్యాతో స్నేహం వదులుకునేది లేదని ఇండియా స్పష్టం చేసింది. ఇప్పుడు చైనాతోనూ సన్నిహితమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్‌సీఓ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటి సారి భారత ప్రధానమంత్రి బీజింగ్ యాత్రకు వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1, 2025 వరకు చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమ్మిట్‌లో పాల్గొనేందుకు చైనా సందర్శించనున్నారు.




రాహుల్‌కు

## ఈసీ సవాల్..

ఆధారాలు సమర్పించండి లేదా క్షమాపణ చెప్పండి

- ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలు
- రాహుల్ విశ్లేషణ అసంబద్ధమన్న ఎన్నికల సంఘం
- ఆధారాలతో ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని రాహుల్‌కు ఈసీ సవాల్
- లేదంటే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తీవ్ర హెచ్చరిక

ఢిల్లీ,: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. రాహుల్ విశ్లేషణను 'అర్థం పర్థం లేనిది'గా అభివర్ణించిన ఈసీ, ఆయన తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని శుక్రవారం సవాల్ విసిరింది.



ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే..

## మీపై మేం దాడి చేస్తాం

ఈసీకి రాహుల్‌గాంధీ వార్నింగ్

ఢిల్లీ,: భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు పై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం ను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీ గా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరు లోని ఫ్రీడమ్ పార్క్ లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు.

కేసీఆర్‌ని అరెస్ట్ చేయాల్సిన

## పనిలేదు..

కేసీఆర్‌ను ఓడించడమే ఆయనకు అతిపెద్ద శిక్ష అన్న రేవంత్‌రెడ్డి



ఢిల్లీ,: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారంతో పోల్చారు. కేసీఆర్‌ను జైలుకు పంపుతారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి ఆ విధంగా స్పందించారు. "జైలులో ఖైదీలను పోలీసులు ఎలా పర్యవేక్షిస్తారో, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూడా అదేవిధంగా పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది.



భారత్ వ్యూహాత్మక

## అడుగులు

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

మాస్కో : గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు.



ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలో

## నరేంద్రమోదీకి చెబుతా

ఇజ్రాయెల్ ప్రధాని

ఢిల్లీ,: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఎలా వ్యవహరించాలనే అంశంపై తాను భారత ప్రధాని నరేంద్ర మోదీకి కొన్ని సలహాలు ఇస్తానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ ఇద్దరూ తనకు అత్యంత సన్నిహితులని, కాబట్టి తాను వారికి సాయపడగలనని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారత జర్నలిస్టుల బృందంతో నెతన్యాహు మాట్లాడారు.



కేటీఆర్‌కు రాఖీ కట్టిన

## లగచర్ల ఆడబిడ్డ జ్యోతి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కు న్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కటామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు.

# ఘనంగా శ్రావణమాసం వరలక్ష్మి దేవి పూజలు



**దమ్మాయిగూడ, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :శ్రావణమాసం వరలక్ష్మీ దేవి పూజలు శుక్రవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి ఆధ్వర్యంలో రమణనగర్ లోని తన నివాసంలో ఘనంగా వరలక్ష్మి దేవి పూజనిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరస్పరం వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ దేవి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారమన్నారు. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య అని, హిందూ మతం ప్రకారం ఈ పండగ ఎంతో విశిష్టమైనదన్నారు.

వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తామన్నారు. వివాహమైన మహిళలు శ్రావణమాసం లో వరలక్ష్మి అమ్మవారిని పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానమన్నారు. వరలక్ష్మి అమ్మవారిని పూజిస్తే అష్టైశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, అక్షయ, సహజ, రమ్య, శిరీష, భవిష్య, సంతోషి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# అన్నా చెల్లెళ్ళ అనుబంధం, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షబంధన్



**నాగారం, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :అన్నా చెల్లెళ్ళ అనుబంధం, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షబంధన్ అని సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నాగారం, రాంపల్లిలలోని సెరినిటి పాఠశాలల విద్యార్థులు ఒకరి కొకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్ష, నాకు నీవు రక్ష మనిద్దరం కలసి దేశానికి రక్ష, అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు రక్షాబంధన్ యొక్క విశిష్టతను తెలిపారు. ఈ కార్య క్రమం లో పాఠశాల కరస్పాండంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణ మి ప్రతీక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నా రు. ఉప్పల్ నియోజకవర్గ సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహెూదర త్వాని కి ప్రతీకగా నిలుస్తుంద న్నారు. జీవితాం తం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ము ల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని ఆయన తెలిపారు.




రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సహెూదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహల్లో జరుపుకోవాలని ఆయన కోరారు.

(ఉప్పల్, తెలంగాణ దిశ)

# సీజనల్ వ్యాధులను దృష్టి వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ కలెక్టరేట్ ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :
కాప్రా మండలం జవహర్ నగర్ పి హెచ్ సి సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎఎన్ సి ఎన్ని కేసులు మిస్ అవుతున్నాయని, పరీక్షలకు రాని వారిని ఏవిధంగా గుర్తిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ సి పరీక్షలకు రానివారిని గుర్తించి ఆశావర్కర్లు, ఎఎంసిల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. సి సెక్షన్ వరకు వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా పేషంట్లకు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ల్యాబోరేటరీని పరిశీలించి రోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని, ఇక్కడ ఎన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇక్కడ లేని పరీక్షలు ఎక్కడ చేయిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి పేషంట్ల నమోదు రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్ డేట్ అవుతుందా అని కలెక్టర్ ఆరా తీసారు. కలెక్టర్ ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. అవసరమైన మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ వేసి తనకు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని అన్నారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమాగౌరీ, మెడికల్ ఆఫీసర్ సుష్మ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సకల శుభాలు అందించే శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతం

## - మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత



**దమ్మాయిగూడ, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :సకల శుభాలు అందించే శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతం పూజ ఎంతో విశిష్టమైనదని మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత అన్నారు. శుక్రవారం జర్నలిస్ట్ కాలనీలోని తన నివాసంలో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ మహిళలు వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతానికి ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహించి సిరి సంపదలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ఇస్తుందని ఆమె తెలిపారు. హిందూ సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు వరలక్ష్మి పూజను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. సాధారణంగా వివాహిత స్త్రీలు తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రతి శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవిని ఆరాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొర సుమిత్ర, మీనాక్షి, సువర్ణ, నాగలక్ష్మి, శ్రావణి, లత, లక్ష్మి, హారిక, రేణుక, కవిత, సహజ, దీక్షిత, భవిష్య తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రగతి నగర్ లో సిపిఎం నిరసన

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :బీహార్ రాష్ట్రంలో జరిగిన ఓటర్ల నమోదు అవకతవకలపై కేంద్ర సిపిఎం కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని ఏనుగు బొమ్మ సెంటర్ వద్ద బాచుపల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, ఎం. చంద్రశేఖర్, కృష్ణయ్య, సిపిఎం పార్టీనాయకులు బాల పీరు, అక్బర్, ప్రవీణ్, ధనుష్, కృష్ణారావు, భగత్, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## - మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా మూడు చింతలపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని తహసిల్దారును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు.

# అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

## కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీతకు రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి శుక్రవారం అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

**కీసర, ఆగస్టు 08, (తెలంగాణ దిశ)** :
శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ఆన్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతుల చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా జరిగాయి. భక్తులు ఈ వ్రత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు వాళ్ళ మొక్కులు చెల్లించుకున్నారు.



# సంపాదకీయం

## ఆపరేషన్ సింధూర్

## ఎవరు పాస్... ఎవరు ఫెయిల్

పహేల్గాం లో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోతోంది. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్దాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకట్టుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం. అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు.. ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది. ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలో ఆంతర్యం ఏమిటని కూడా చర్చ జరిగింది. చేయాలనుకున్న ఆపరేషన్ పూర్తిగా చేయకుండానే యుద్ధ విరమణ చేయడంపై కూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఇన్ కెమెరా లో చర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమీ లేదు. యద్ధం వల్ల శత్రు దేశాన్ని ఏవిధంగా దెబ్బకొట్టారో వివరాలతో పాటు, మనం కూడా ఎంతవరకు నష్టపోయామో కూడా ప్రధాన విపక్ష నేతలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది అనే వాదన కూడా వినిపిస్తోంది. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ దృష్టి ప్రస్తుతం నోబెల్ శాంతి బహుమతిపై పడిందనే ప్రచారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోంది. గతంలో అమెరికా అధ్యక్షులు పెద్దన్న పాత్ర పోషించి ఎలాగైతే నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నరో అదే విధానం తాను అనుసరించి ప్రపంచ చరిత్రలో శాంతిదూతగా నిలిపోవాలని ట్రంప్ కు కొత్త ఆలోచన వచ్చిందని, అందులో భాగంగానే ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా తాను మధ్యవర్తిగా వ్యవహరించి, యుద్ధాన్ని ఆపేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని ఒక వాదన వినిపిస్తోంది. ఆ ప్రక్రియలో భాగంగానే భారత్ ? పాకిస్తాన్ ల మధ్య యద్ధం ఆపివేయాలని తలంపుతో ఆపరేషన్ సింధూర్ విషయంలో ట్రంప్ జోక్యం చేసుకున్నట్లు చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో ఏ దేశాల మధ్య ఎక్కడ యుద్ధం జరిగినా ట్రంప్ ఆ యద్ధం ఆపడానికి ప్రయత్నం చేయడం, అందుకు అనుగుణంగా గ్లోబల్ గా ప్రచారం కూడా చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో ప్రపంచంలో ఎక్కడ యద్ధం జరిగినా ప్రోత్సహిస్తూ వారికి యుద్ధ సామాగ్రి చేరవేసి, దేశాల మధ్య యుద్ధకాంక్షను సొమ్ము చేసుకొన్న అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు శాంతి వచనాలు పలికేందుకు కారణం అదే అని అంటున్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరగాలి, ఆ యుద్ధం తన ప్రమేయంతో విరమణ అయిందనే ప్రచారం చేసుకోవడం ట్రంప్ పనిగా పెట్టుకున్నారని కొంత మంది విశ్లేషిస్తున్నారు. ఏమైనా ఆపరేషన్ సింధూర్ ద్వారా ట్రంప్ లబ్దిపొందారనే వాదన వినిపిస్తోంది.

# జమ్మిగడ్డలో అక్రమ నిర్మాణాల జోరు

## - పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

## - మున్సిపల్ ఆదాయానికి గండి..





**ఏఎస్‌రావునగర్ ఆగస్టు 08,(తెలంగాణ దిశ) :** కాప్రాసర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమవుతుండడంతో అక్రమ నిర్మాణాల జాతర "మూడు పువ్వులు ఆరుకాయలు"గా కొనసాగుతుంది. స్లాబు వేసేందుకు రోడ్లను బ్లాక్ చేస్తున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. రోడ్లపై రాకపోకలు సాగించే వారిపై దౌర్జన్యాలు సైతం చేస్తున్నారు. అదనపు అంతస్తులు, పెంట్ హౌస్ లు నిర్మిస్తున్న పట్టించుకునే నాథుడు లేకుండా పోయారు. సర్కిల్‌డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి,ఇతర అధికారులు అక్రమనిర్మాణాలనుపట్టించుకోకపోవడంతోకిందిస్థాయి సిబ్బంది అందిన కాడికిదండుకుంటూ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు చోటమోట నాయకులు అక్రమ నిర్మాణ దారులకు సపోర్టుగా ఉంటూ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెలిసింది.

**అంతా మేం చూసుకుంటాం... మీరు పని కానీచేయండి..**

అంతా మేంచూసుకుంటాం మీరు పని కాని చేయండి అంటూ కొంతమంది బ్రోకర్లు అక్రమ నిర్మాణాల దారుల నుంచి అడ్డంగా వసూళ్లు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

లక్షలాది రూపాయలు డీలిగ్ చేసుకొని అధికారులు ఇతరులు జోక్యం చేసుకోకుండా అడ్డుపడు తున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్లినప్పటికీ కిందిస్థాయి అధికారులు మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## క్రీడా పాఠశాలలు పతకాలు సాధించే

# కర్మాగారాలుగా మారాలి



## - విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ...

### - ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థి ఫలితాలపై సమీక్ష

### - స్పోర్ట్స్ స్కూళ్ళు, అకాడమీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### - క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, ఆగస్టు 08,(తెలంగాణ దిశ) :** తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు పతకాలు సాధించే కర్మాగారాలుగా మారాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ బి స్టేడియంలో చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఆయన రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల పనితీరు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరగాలని సూచించారు. హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌తో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ స్కూళ్లలో ఆధునిక క్రీడా శిక్షణ, విద్యలో మెరుగుదల సాధించాలని అధికారులకు సూచించారు. హకీంపేట్‌లో తక్షణ మరమ్మతులు, అన్నిస్కూళ్లలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ అకాడమీల పనితీరు మెరుగుపరిచి విద్యార్థి క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం నిర్వహించాలని కోరారు. స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీలలో త్రై మాసికంగా బ్యాటరీ టెస్టులు నిర్వహించి,కంప్యూటరైజ్డ్ రిపోర్టులు తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.



ప్రతిభ ఆధారంగా విద్యార్థుల వర్గీకరణ (ఎఎఫ్) చేసిక్రీడా ప్రతిభ లేని వారిని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లకు బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్‌స్కూల్లో పనిచేసే అధికారులు సిబ్బంది కోర్సులు అందరూ విద్యార్థుల సంక్షేమం కోసం తమ పిల్లలుగా చూసుకోవాలని వారికి ఇబ్బందులు రాకుండా వారియోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రేర ణాత్మక తరగతులు, వ్యక్తిత్వ వికాస అంశాల్లో శిక్షణ యోగ శిక్షణ తప్పనిసరి చేయాలని ఆయన అధికారు లను ఆదేశించారు. తెలంగా ణ విద్యార్థిని విద్యార్థులు సాధించిన విజయాలను ప్రదర్శించేందుకు ప్రతి స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కొరకు విజిటర్స్ హాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఎల్‌బి స్టేడియంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం చేసి అన్ని అకాడమీలను స్పోర్ట్స్ స్కూల్ లలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఈ కాన్ఫరెన్స్ వాళ్లకు అనుసందించాలని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడా శాఖలోని అన్ని విభాగాలపై నిరంతరం సమీక్షలు చేస్తామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీల పనితీరు మెరుగు పరచడమే కాకుండా అన్ని అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకుంటూ సమగ్ర క్రీడాభివృద్ధి కోసంకృషి చేస్తామని ఆయన తెలిపారు. విధుల్లో అలసత్వం వహించే ఎవరిని కూడా ఉపేక్షించమని మంత్రి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డితో పాటు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి టి. మమత, డిప్యూటీ డైరెక్టర్లు జి.చంద్ర రెడ్డి, జి. రవీందర్, డా. రవి శంకర్ పల్లెల, ఎస్‌ఎం. బాషా, జి. అశోక్ కుమార్, పి. సందీప్ కుమార్, సురేష్ కాలేరు తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# పోస్టాఫీసు ముందు మహిళలు

హైదరాబాద్ : వికారాబాద్ జిల్లాలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. పరిగిలోని స్థానిక మహిళలు ఒక్కసారిగా పోస్టాఫీసు వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే భాగ్యలక్ష్మి స్కీం ద్వారా రూ. 2,500 నగదు జమ అవుతోందని స్థానికంగా వదంతులు రావడంతో..వందలాది మహిళలు ఆ డబ్బులు తీసుకుందామని.. పోస్టాఫీసులో అకౌంట్‌లు తెరిచేందుకు ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. చిన్న పిల్లల్ని సైతం పట్టుకుని లైన్‌లో నిల్చున్నారు. అయితే ఇదంతా వట్టి పుకార్లు మాత్రమేనని.. భాగ్యలక్ష్మి స్కీంకు సంబంధించిన ఎలాంటి సర్క్యులర్ కూడా తపాలాశాఖకు రాలేదని.. సరైన సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక ప్రకటనలు ఫాలో అవ్వాలని తపాలా శాఖ సిబ్బంది కోరారు. అయితే తమ శాఖలో ఇలా అకౌంట్ల సంఖ్య పెరగడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ అసత్య ప్రచారాల గురించే ఎందుకు చెప్పుకుంటున్నామంటే తాజాగా, తెలంగాణలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 నగదును ఖాతాల్లోకి జమ చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్? పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత త్వరలో ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకొని అర్హులైన ప్రతి మహిళకు ఈ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. అయితే ఈ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా రాష్ట్రంలో ఓ పుకారు మాత్రం వేగంగా విస్తరించింది. ప్రభుత్వం పోస్టాఫీసులో ఖాతా ఉన్న వారికే మహాలక్ష్మి డబ్బులు ఇస్తుందన్నదే ఈ పుకారు. ఇంకేముంది ఆ సమాచారం నోటా ఈనోటా చేరి జనాలు పోస్టాఫీసులకు క్యూ కట్టేలా చేసింది. ఇది వికారాబాద్? జిల్లా పరిగిలో జరిగిందమహాలక్ష్మి పథకం ఆశిస్తున్న మహిళలు వందలాదిగా పోస్టాఫీసు వెళ్లి కొత్త ఖాతాలను తెరవడానికి బారులు తీరారు. ఉదయం నుంచి పోస్టాఫీసు ప్రాంగణం అంతా జనసందోహంతో మారిపోయింది. ఆధార్ కార్డులు, జీరాక్సులతో పోస్టాఫీస్? తెరవకముందే అంతా క్యూ కట్టారుఒకరికొకరు చెప్పుకోవడం వల్లే తాము ఇక్కడకు వచ్చామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయం అడిగితే పోస్టల్ సిబ్బంది దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారని మహిళలు చెబుతున్నారు. ఖాతా తెరవడానికి పొద్దున్నే అన్ని పనులు మానుకొని వచ్చామని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సి వచ్చిందని వాపోయారు. మాకే సమాచారం లేదు : పోస్టాఫీసు మేనేజర్‌ను ఈ విషయంపై వివరణ కోరగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్? లేదా ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. నగదు బదిలీలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్?సైట్లు, అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ వార్తా సంస్థలను మాత్రమే అనుసరించాలని అధికారులు సూచిస్తున్నారు.

## ప్రేమానురాగాలకు అనుబంధం

# రక్షాబంధన్



అన్నా చెల్లెళ్ళ అనుబంధం, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అని కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా డివిజన్ ప్రజలకు ఆయ న శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్ష,నాకు నీవు రక్ష మనిద్దరం కలసి దేశానికి రక్ష అని ప్రతిజ్ఞ చేయాలని ఆయన సూచించారు. రక్షాబంధన్ యొక్క విశిష్టతను నేటి తరానికి తెలియజేయాలని అన్నారు.

(ఏఎస్ రావునగర్, తెలంగాణ దిశ)

## మాడిపోయిన కిచిడి.. గొడ్డుకారం.. తల్లడిల్లుతున్న విద్యార్థులు



**మహబూబాబాద్,తెలంగాణ దిశ:** గురుకుల పాఠశాలల్లో అత్యంత దయనీయ పరిస్థితులు వెలుగు చూస్తున్నాయి. తినడానికి సరిగ్గా తిండి కూడా లేదు. పౌష్టికాహారం అందించాల్సింది పోయి మాడిపోయిన అన్నం, గొడ్డుకారం పెట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. పిల్లల అనారోగ్యానికి కారణమవుతున్నారు. పట్టణ కేంద్రంలోని గిరిజన గురుకుల కాలేజీని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూనియర్ కళాశాల వంట గదులను, విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌ను ఆమె పరిశీలించారు. మాడిపోయిన కిచిడి, గొడ్డుకారంతో విద్యార్థులకు అల్పాహారం పెట్టడంపై ఆర్‌సీవో రత్నకుమారిపై సత్యవతి రాథోడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన మెనూ పాటిస్తూ వసతి సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి ఆదేశించారు.

## ప్రతి గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత అవసరం.



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** ప్రతి గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత అవసరమని కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండలం లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ప్రతి గ్రామంలో ఈ వర్షాకాలంలో మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని దోమలు పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటి ట్యాంకుల్లో మరియు చేతబావుల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ వేయాలని పేర్కొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ఉంటూ ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

# విద్యార్థులకు నిరంతర 'ఉపకారం'

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, సామాన్య వ్యవసాయ కుటుంబాలకు చెందిన పిల్లలకు తమ చదువుకోసం తల్లిదండ్రులు పడే తాపత్రయం, ఆర్థిక ఇబ్బందులు బాగా తెలుసు. అలాంటి వారిని వెన్నుతట్టి ప్రోత్సహించి అద్భుతాలు సృష్టించే ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు. అలాంటి కృషి నిరంతరం సాగిస్తున్న ఉపాధ్యాయుడు బండి రాము. కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలు (నేషనల్ మీన్స్-కమ్- మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)లను సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. ఆర్థిక వెసులుబాటుతో చదువుల్లో ఉన్నతంగా రాణించేలా కృషి చేస్తున్నారు. రాముతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములయ్యారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామానికి చెందిన బండి రాము గత 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. విద్యార్థుల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధికి ఆయన కృషిచేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే ఉపకార వేతనాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చో, తద్వారా తమ చదువును ఎలా కొనసాగించొచ్చో ఆయన విద్యార్థులకు వివరిస్తారు. ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు వస్తే తమ చదువుకు కొంత భరోసా ఉంటుందని, తల్లిదండ్రులకు ఆర్థిక భారం ఎంతోకొంత తగ్గుతుందని ఆయన పిల్లలకు ప్రబోధిస్తుంటారు. పిల్లల అభిరుచులను తెలుసుకోవటమే కాకుండా ఎంపిక చేసుకున్న రంగాల్లో స్థిరపడాలంటే భవిష్యత్తుకు భరోసా ఉండాలంటే ఎలాంటి ప్రణాళిక ఉండాలో సోదాహరణంగా చెబుతుంటారు. ప్రపంచ విజ్ఞానం, జాతీయ అంతర్జాతీయ పరిణామాలు, కెరీర్ గైడెన్స్, లక్ష్యాల ఎంపిక- వాటి సాధనకు అవసరమైన కృషి, ప్రణాళికా పద్ధతులు గురించి తెలియజేస్తుంటారు. ఆడుతూ పాడుతూ పాఠాలు బోధించటం ఆయనలో సరికొత్త శైలి. ఎక్కడ పనిచేసినా అక్కడి పిల్లలతో మమేకమై వారిలోని సృజనాత్మక శక్తులను వెలికితీసి, వారిని మరింత నిపుణులుగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తుంటారు. పనిచేసిన అన్ని చోట్లా మంచి ఉత్తీర్ణతా ప్రమాణాలు సాధించటమే కాకుండా జాతీయ ప్రతిభా ఉపకార వేతనాల సాధనలో విద్యార్థులను నిపుణులుగా తయారుచేస్తారు. ఏటేటా తను పనిచేసే పాఠశాలలో కొంతమంది విద్యార్థులైనా ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యేలా పాటుపడుతుంటారు. బొల్లాపల్లి మండలం రావులాపురం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో అక్టోబర్ 17, 2012న ఆయన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా (స్కూల్ అసిస్టెంట్)గా విధుల్లో చేరారు. ఆ తర్వాత రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెంలో పదేళ్లపాటు పనిచేశారు. అక్కడ పనిచేసిన కాలంలో 145 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌ఎస్‌కు ఎంపికయ్యేలా కృషిచేశారు. తరువాత నర్సరావుపేట మండలం యల్లమందలో ఎనిమిదేళ్లపాటు పనిచేశారు. గత రెండేళ్లనుంచి నాదెండ్ల మండలం సాతులూరు పాఠశాలలో పనిచేస్తున్నారు.



ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురేసి: రొంపిచర్ల మండలంలోని రెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏటేటా విద్యార్థులు ఘనత సాధిస్తున్నారు. 2007 నుంచి 2014 వరకూ ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున ఉపకార వేతనాలను పొందుతూ భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నారు. ఏకంగా 107 మంది ఉపకార వేతనాలను పొందారు. రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఒక ఇంటి బిడ్డలు ఎ.భారతి-సురేంద్రరెడ్డి, సందీప్ రెడ్డి, గోవిందమ్మ,-గోవిందయ్య, అనూష-శిరీష, బల్లగిరి శ్రీను-గోపి, కుంబా గోపి- అశోక్, అమరలింగేశ్వరరావు- కళ్యాణ చక్రవర్తి, రామతులసి- సింగారావు ..

ఇలా ఎందరో ఉపకార వేతనాలు సాధించిన వారిలో ఉన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఫలితాలు వాటంతట అవే తలుపు తడతాయని విద్యార్థులు నిరూపిస్తున్నారు.

ప్రత్యేక తర్ఫీదు: ఉపకార వేతనాలు సాధిస్తున్న విద్యార్థుల్లో ఎక్కువమంది వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే. తమ తల్లిదండ్రులకు ఆర్థిక వెసులుబాటు కల్పించే దిశగా ఉపకార వేతనాలు సాధించాలని చిన్నారులు లక్ష్యం ఏర్పాటు చేసుకుంటున్నారు. దానికి ఉపాధ్యాయుల సహకారం తోడైంది. దీంతో విప్పర్లరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో చదువుతూ ఉపకార వేతనాలు సాధించారు. బండి రాముతో పాటు మరికొంతమంది ఉపాధ్యాయులు ఈ కృషిలో భాగస్వాములవుతున్నారు. 2007 నుంచి ఈ పాఠశాల విద్యార్థులు ఉపకార వేతనాలను సాధిస్తూనే ఉన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఉచితంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. 2007లో 7, 2008లో 8, 2009లో 14, 2010లో 17, 2011లో 26, 2012లో 22 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 2009లో 153 మార్కులతో అల్లటిపల్లి సందీప్‌రెడ్డి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలిచాడు. 2014 నుంచి 2025 వరకూ వందలాది మంది విద్యార్థులకు తర్ఫీదును ఇస్తూనే ఉన్నారు. ఏటేటా ఎంపికలు కొనసాగుతూనే ఉన్నాయి.

సహచర మిత్రబృందం ఐక్యంగా: ఎన్ఎంఎంఎస్ లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దటం కోసం బండి రాము తన సహచర ఉపాధ్యాయబృందం 23 మందితో కృషి ప్రారంభించారు. నర్సరావుపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వెన్నపూస ఎక్కిరెడ్డి (గణిత ఉపాధ్యాయులు- శంకర భారతీపురం జెడ్పీహెచ్ఎస్), షేక్ సుబానీ (సైన్స్ ఉపాధ్యాయుడు, కుంకలగుంట జెడ్పీహెచ్ఎస్), ఇందిర, సుందరమ్మ (ఫిజిక్స్ ఉపాధ్యాయులు-నగరికల్లు), ఎస్‌కె ఫాతిమున్నీసా (సోషల్ ఉపాధ్యాయులు-జెడ్పీహెచ్ఎస్ మాదల) ఇందులో కీలక బాధ్యతలు నిర్వహించారు. నర్సరావుపేట ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో 35 మంది ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నెలరోజులపాటు శ్రమించి 'ఎన్ఎంఎంఎస్- ఎస్ఏటి మెటీరియల్‌ను తయారుచేశారు. ఎంఎస్ఆర్‌కె ప్రసాద్, బి.రామకోటేశ్వరరావు, సాయి తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్, నర్సరావుపేట ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యాల సహకారంతో పుస్తకాలను ప్రింట్ చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారు. అప్పటి జిల్లాకలెక్టర్ ఎస్.సురేష్‌కుమార్ ఉపకార వేతనాలను పొందిన విద్యార్థులతోపాటుగా వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన బండి రాము, ఉపాధ్యాయులను అభినందించారు.

# గుంతకల్లు, గుత్తి స్టేషన్లలో సిగ్నలింగ్ క్యాబిన్




**అనంతపురం,తెలంగాణ దిశ:** అనంతపురం జిల్లా గుంతకల్లు, గుత్తి రైల్వే జంక్ష న్‌లకు మహర్దశ పట్టనుంది. త్వరలోనే అధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు కానుంది. ఇది కనుక పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైళ్లు.. రైల్వేస్టేషన్లలో నిర్దేశిత సమయానికే బయల్దేరుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పుతాయంటున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ వ్యవస్థ కంప్యూటర్ల ద్వారా నడుస్తుందని.. దీంతో రైలు ప్రమాదాలు నివారించ వచ్చని చెప్తున్నారు. అయితే ఇది అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. చుక్‌చుక్ రైలు.. అతనెవరో సినీ రచయిత అన్నట్లుగా మధ్యతర గతి కుటుంబానికి ఓ నేల విమానం.. అలాగే ఈ రైలు జీవిత కాలంలేటుఅని కూడా అతని సహచర రచయిత ఎవరో అన్నట్లు గుర్తు..ఎవరెన్ని విధాలుగా పొగిడినా, తెగిడినా.. రైలంటే ఓ ఎమోషన్.. రైలు ప్రయాణమంటే ఓ అనుభవం.. అది మంచిగా అయినా, ఇబ్బందికరంగా అయినా.. అయితే రైలు ప్రయాణికులకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూనే ఉంటుంది. సువిశాల భారతదేశంలో కోట్లాది మంది జనం ప్రయాణించే రైలును మరింత ఉన్నతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లాలోని గుంతకల్లు , గుత్తి రైల్వే జంక్షన్లలో రైలు ప్రయాణికుల కోసం అత్యాధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు.రైలు ప్రయాణికులను ఎక్కువగా ఇబ్బందికి గురిచేసే అంశాలు.. రైలు టైమింగ్స్.. ఫలానా సమయానికి రైలు బయల్దేరుతుందని.. లేదా వస్తుందని అనుకుంటే.. గంట అటో ఇటో కాక తప్పదు. దీంతో రైల్వేస్టేషన్లలో రైళ్ల కోసం ప్రయాణికులకు నిరీక్షణ తప్పదు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా.. రైల్వేస్టేషన్ల గుండా సకాలంలో రైళ్లు బయలుదేరేలాగుత్తి రైల్వే జంక్షన్ల వద్ద రైల్వే శాఖ అత్యాధునిక వసతులు సమకూర్చుతోంది. ఇందుకోసం రూ. 47.69 కోట్లు కేటాయించారు. ఇటీవల కాంట్రాక్టర్లకు ఈ పనులను కూడా అప్పగించే ప్రక్రియ పూర్తైంది.రూ.47 కోట్లతో చేపట్టే పనులు పూర్తి అయితే.. గుంతకల్లు, గుత్తిలలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. గుంతకల్లు జంక్షన్‌లో ప్రస్తుతం మూడు సిగ్నలింగ్ క్యాబిన్లు ఉన్నాయి. అయితే వీటిని తొలగించి అన్నింటినీ ఒకేచోట అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రత్యేకంగా సిగ్నలింగ్ క్యాబిన్ నిర్మించారుఅధునాతన సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి వస్తే.. సిగ్నల్స్ కంప్యూటర్ ద్వారా పనిచేస్తాయి. దీంతో రైళ్లు డేంజర్ సిగ్నళ్లు దాటడం వంటి ఘటనలకు ఆస్కారం ఉండదు. అలాగే రైలు ప్రమాదాలను కూడా నివారించవచ్చని అధికారులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో యార్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే తప్ప.. సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు చేయలేమని అధికారులు చెప్తున్నారు. దీంతో అడ్వాన్స్‌డ్ సిగ్నలింగ్ క్యాబిన్ అందుబాటులోకి రావటానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# రైతుకు దొరికిన మరో వజ్రం



**కర్నూలు,తెలంగాణ దిశ:** కర్నూలు జిల్లాలో వజ్రాల వేట ఊపందుకుంది. వర్షాలు కురుస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వజ్రాల కోసం పొలాల్లో వెతుకుతున్నారు. తుగ్గలి మండలం దిగువ చింతల కొండలో ఓ రైతుకు దొరికిన వజ్రాన్ని రూ.13.5 లక్షలకు ఓవ్యాపారి కొనుగోలు చేశాడు. అయితే, వజ్రాల కోసం జనం పొలాల్లో తిరగడం తో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. వ్యాపారులు సైతం ఎక్కువ ధర చెల్లించి వజ్రాలను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు. కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది.. వర్షాలు పడటంతో జిల్లాతో పాటూ ఇతర ప్రాంతా ల నుంచి వచ్చి గాలిస్తున్నారు. తాజాగా తుగ్గలి మండలంలోని దిగువ చింతలకొండ గ్రామంలో ఒక రైతుకు రెండు రోజుల కిందట పొలం పని చేస్తుండగా వజ్రం దొరికింది. ఆ వజ్రాన్ని అమ్మకానికి పెట్టారు.. చెన్నంపల్లికి చెందిన ఒక కొత్త వ్యాపారి దానిని రూ.13 లక్షల 50 వేలకు కొనుగోలు చేశాడు. వజ్రం దొరికిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.కర్నూలు జిల్లా జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి రెవెన్యూ పొలాల్లో వజ్రాలు దొరుకు తుంటాయి. ఈ సంవత్సరం పెండేకల్లు, డీసీకొండ పొలాల్లో కూడా వజ్రాలు లభించాయి. చాలా సంవత్సరాల క్రితం రాంపల్లి గ్రామ పొలాల్లో ఇద్దరు రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా వారికి వజ్రం దొరికింది. జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం వ్యాపారు లు అందరూ కలిసి విలువైన, బరువైన వజ్రం ఎవరికైనా దొరికితే తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని స్థానికులు చెబుతున్నారు.తొలకరి జల్లులు పలకరించగానే కర్నూలు జిల్లాలో వజ్రాలు మెరుస్తున్నాయి. రంగురాళ్లు తమ చేతిలో మెరిసి రాత మారుస్తుందని ఆశతో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వజ్రాల కోసం వందలాది మంది పొలాల్లో వెతుకుతున్నారు. అయితే వందలాది మంది పొలాల్లో తిరగడంతో భూమి గట్టిపడి సాగుకు ఇబ్బందిగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో తిరుగుతూ మొక్కలు తొక్కేస్తుండటంతో పంట దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు విసిగిపోయి "మా పొలాల్లో వజ్రాలు వెతకరాదు" అని హెచ్చరిక బోర్డులు పెడుతున్నారుగతంలో వజ్రాలు కొనేందుకు ఒకరిద్దరే ఉండేవారు. అప్పుడు వాళ్ళు ఎంత ఇస్తే అంత తీసుకొని వజ్రాన్ని వాళ్లకి ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు కొనేవాళ్ళు ఎక్కువయ్యారు. దొరికే రాళ్ల నాణ్యతను బట్టి పోటీ పడి ధర చెల్లిస్తున్నారు. మొత్తం పది మంది వ్యాపారులు కొనేందుకు పోటీ పడుతున్నారు. వజ్రం విలువ తెలిసిన వాళ్ళు ఏజెంట్లు చెప్పిన ధర నచ్చకపోతే నేరుగా వ్యాపారులకు సమాచారం ఇస్తున్నారు. వెంటనే వ్యాపారులు అక్కడికి చేరుకొని వేలం పాట నిర్వహిస్తారు. ఎక్కువ డబ్బులు ఎవరు ఇస్తే వారికే ఆ వజ్రం దక్కుతుంది.

# ఛలో గోవా..పోస్టర్ ఆవిష్కరణ..



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** కమాన్ పూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంముందు గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబీసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సార్ అది జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో మనం పోరాడి వెనక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో.. అఖిలభారత మేమెంతో..

మాకంతా.. హలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్ లు పాల్గొన్నారు.

# శబరిమల రోప్ వే




ఢిల్లీ,: రోప్‌వే ప్రాజెక్ట్ యొక్క సన్నిధానం మరియు పంపా స్టేషన్ల బయటి గోడను 2 మీటర్లు తగ్గించాలనే అటవీ శాఖ యొక్క కొత్త ప్రతిపాదనను దేవస్వం బోర్డు ఆమోదించింది. చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ (ఫారెస్ట్ మేనేజ్‌మెంట్) నేతృత్వంలో జరిగిన స్థల తనిఖీలో అటవీ భూమి పరిమాణాన్ని తగ్గించే ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. రోప్‌వే ప్రణాళికలో పంపా హిల్‌టాప్ మరియు మలికప్పురం పోలీస్ బ్యారక్‌లలోని స్టేషన్లకు ఆనుకొని 10 మీటర్ల ప్రాంతం ఉంది. దీనిని 8 మీటర్లకు తగ్గించాలి. ఉద్యోగుల కోసం కార్యాలయం మరియు నివాస భవనాలను స్టేషన్ లోపలే నిర్మించాలని మరియు చెట్లను నరికివేయడానికి బదులుగా నాటాలని సూచించబడింది. ఈ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా కేంద్ర ఆమోదం పొందాలి. బదులుగా, కులతుపుజలోని కట్టిలప్పర వద్ద భూమిని అటవీ శాఖకు అప్పగించారు. 40 నుండి 60 మీటర్ల ఎత్తు వరకు 5 స్తంభాలు కలిగిన ఈ ప్రాజెక్టుకు కేంద్ర పులుల సంరక్షణ సంస్థ, కేంద్ర అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ, బెంగళూరు ప్రాంతీయ కార్యాలయం మరియు కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతి అవసరం. మొత్తం 80 చెట్లను నరికివేయాల్సి ఉంటుంది. డిజైన్‌లో ఎటువంటి మార్పు ఉండకూడ దని మరియు సాధ్యమైనంతవరకు చెట్ల నరికివేతను నివారించాలని అటవీ ప్రధాన సంరక్షణాధికారి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ. 250 కోట్లు. నిర్మాణ పనులను దామోదర్ రోప్‌వే ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ (ప్రైవేట్) లిమిటెడ్ నిర్వహిస్తోంది. దేవస్వం బోర్డు సభ్యుడు ఎ.అజికుమార్, దేవస్వం కమిషనర్ సునీల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామా ప్రసాద్, ఫారెస్ట్ విజిలెన్స్ డిఎఫ్ఓ ఎస్. వినోద్, పెరియార్ టైగర్ సంక్చురి డిప్యూటీ డైరెక్టర్ సందీప్ నాయర్, రన్నీ డిఎఫ్ఓ ఎన్. రాజేష్, మరియు రోప్‌వే కన్స్ట్రక్షన్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఉమా నాయర్ సంయుక్తంగా తనిఖీ చేశారు.

# నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి



**నెల్లూరు,తెలంగాణ దిశ:** ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ అలిగేషన్స్ చేస్తున్నారు ఎంపీ గారు నొచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్థబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారు. వైసీపీలో ఒకనాటి ప్రత్యర్థులంతా ఇప్పుడు ఆయనకు ఎదురు నిలిచి సవాల్ చేస్తుండటంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఎంపీగారు..పెద్ద డెసిషనే తీసుకున్నారట.అలిగేషన్స్ ఎక్కువైపోవడంతో నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 400 కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్న ఆలోచనను విరమించుకున్నట్లు ప్రకటించారు. 400 కోట్ల రూపాయల పెట్టుబడితో క్వార్ట్జ్ ఫ్యాక్టరీ పెట్టి వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నానని, ప్రభుత్వాన్ని అనుమతులు అడిగానని చెప్పుకొచ్చారు. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్ట్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నట్లు చెప్తున్నారు.సొంత డబ్బుతో సేవ చేస్తుంటే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటున్న ఆయన..ఎవరన్నా ఆసక్తి ఉన్న వాళ్ళు ఫ్యాక్టరీ పెట్టాలని వస్తే వారికి సహకరిస్తానంటున్నారు. అంతేకాదు క్వార్ట్జ్ అంశంలోకి తనను లాగితే వాళ్ళ ఖర్మకి వదిలేస్తున్నా అని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మాటలు పడలేకే క్వార్ట్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు ప్రకటించేశారు. వేమిరెడ్డి ఒక్కసారి గరం గరమై..నో బిజినెస్ అంటూ చేసిన వ్యాఖ్యలు సెన్సేషన్ అవుతున్నాయి. ఆయన స్వపక్షంలోని ఎదుటి పక్షంలోని ప్రత్యర్థులు అందరికీ ఒకే మాటతో జవాబు చెప్పారా అన్న చర్చ సాగుతోంది.ఏ పార్టీతో సంబంధం లేకుండా బిజినెస్ చేసినప్పుడు అంతా బానే ఉంటుంది. ఏదైనా ఒక పార్టీకి దగ్గరగా ఉన్నప్పుడు లేక ఏదైనా ఓ పార్టీలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నప్పుడే సమస్య వచ్చి పడుతుంది.వేమిరెడ్డికి ఎంత మంచి వ్యాపారవేత్త అని పేరున్నా..సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్నారని గుర్తింపు ఉన్నా.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రతిపక్షాల ఆరోపణలు కామన్. వైసీపీలోఉన్నప్పుడు టీడీపీ ఆయనను టార్గెట్ చేయొచ్చు.ఇప్పుడు ఆయన టీడీపీలో ఉన్నారు కాబట్టి వేమిరెడ్డి టార్గెట్‌గా వైసీపీ ఆరోపణలు చేస్తుంది. కానీ వేమిరెడ్డి టీడీపీ ఎంపీగా ఉంటూ..తనపై వస్తున్న ఆరోపణలు తట్టుకోకపోవడం చర్చకు దారితీస్తోంది. వ్యాపారవేత్తగా ఉన్నప్పుడు అన్ని పార్టీలతో మంచి రిలేషన్స్ ఉంటాయి. కానీ రాజకీయ రంగు అంటించుకుంటేనే విమర్శలు, ఆరోపణలు కామన్. జన్యూన్‌గా క్వార్ట్జ్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఉపాధి కల్పించాలనుకున్నా..వైసీపీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పే ప్రయత్నం చేయొచ్చు.కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా క్వార్ట్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆలోచనే విరమించుకోవడంతో.. ఎంపీగారు ఇంత సెన్సిటీవ్ అయితే ఎలా అని చర్చించుకుంటున్నారట పబ్లిక్. ఆరోపిస్తుంది ప్రతిపక్షమైనా నమ్మాల్సింది ప్రజలు కదా ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వేమిరెడ్డి క్వార్ట్జ్ బిజినెస్‌కు గుడ్‌బై చెప్పడం మాత్రం అటు ప్రతిపక్షంలో..ఇటు అధికార కూటమితో పాటు ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది.

# ఏఐతో రీ నోట్ బుక్



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** రీనోట్ ఏఐ నోట్ బుక్ డిజిటల్ రాతల్లో కొత్త విప్లవం తీసుకొచ్చింది. పుస్తకాలు డైరీలు పక్కన పెట్టి కొత్త టెక్నాలజీతో రాతలు మార్చేలా హైదరాబాద్‌కు చెందిన క్వాడ్రిక్ ఐటీ సంస్థ రూపొందించిన ఈ సరికొత్త రీనోట్ ఏఐ నోట్ బుక్ చూపరులను హౌరా అనిపిస్తుంది. ఈ రీనోట్ ఏఐ నోట్ బుక్ అనేది ఒక స్మార్ట్, రీయూజ్ పరికరం. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిజికల్ రాతలను డిజిటల్ టెక్నాలజీతో కలిపి అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ంఎ-ఆధారిత రీయూజబుల్ నోట్ బుక్‌గా గుర్తించబడింది.ప్రస్తుతం ఢిల్లీ ఎక్స్ ఫోలో ఈ ఏఐనోట్ బుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 25 పేజీలు ఉండే ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుమన్ బాలబొమ్మ సృష్టించారు. టెక్నాలజీని ఉపయోగించి చేతిరాతను డిజిటల్ టెక్స్ట్‌గా మార్చే వినూత్న ఆలోచన ఆచరణలో పెట్టి అందర్ని ఆశ్చర్య పరిచారుడు సుమన్. తాను రూపొందించిన పరికరం అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో దీని ధరను కూడా కేవలం రూ.999కే ఆయన అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ప్రొఫెషనల్స్, క్రియేటివ్ వ్యక్తులకు ఒక ఇదొక సంపూర్ణ సొల్యూషన్‌గా మారనుంది.ఈ సందర్భంగా సుమన్ బాబొమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం టాప్ సిటీలు, ఇన్నోవేషన్‌ను ఇష్టపడే సంస్థలను టార్గెట్ చేసినా, త్వరలో చిన్న టౌన్లు, ప్రభుత్వ పాఠశాలలు, పల్లెటూళ్లకు కూడా దీన్ని తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం లోకల్ భాషల్లో ట్రైనింగ్ ఇస్తూ, అందరికీ ఈ టెక్నాలజీని పరిచయం చేస్తామన్నారు.రీ నోట్ కి దుబాయ్, జపాన్ వంటి దేశాల్లో జరిగిన టెక్ ఈవెంట్లలో సూపర్ రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. జపాన్ ప్రభుత్వం సబ్సిడీ కూడా ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మన దేశంలో గూగుల్, కేంద్ర ఐటి శాఖ కలిసి గుర్తించిన టాప్ 100 యాప్స్‌లో ఇదీ ఒకటి అని ఆయన తెలిపారు. ఇండియన్ టెక్నాలజీ ప్రపంచాన్ని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదే నిదర్శనమని సుమన్ చెప్పుకొచ్చారు.

# ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలు

**ఏలూరు,తెలంగాణ దిశ:** పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్‌రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్‌రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు.కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. అయితే జిల్లాలో తనపై కేసులు పెరిగిపోవడంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు లక్ష్మన్ ఏలూరు జిల్లాకు షిఫ్ట్ అయ్యాడు. గత కొన్ని రోజులుగా అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మణ్ ఒక రోజు పని నిమిత్తం ఏలూరు రైల్వే స్టేషన్‌కు పరిసరాల్లోకి వెళ్లాడు. అక్కడ ఉన్న కెమెరాలు లక్ష్మణ్‌ను గుర్తించి వెంటనే ఏలూరు కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారం అందించాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్‌ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్‌తో లక్ష్మణ్‌కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మంథని కవయిత్రికి సినారె సాహిత్య పురస్కారం

## –నేడు హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం



**మంథని,తెలంగాణ దిశ:** ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న ఆదివారం అరుణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేకశైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి.

పురస్కారాలు...: అరుణ నారదభట్ల ఇప్పటికే ఎన్నో పురస్కారాలు పొందారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్నారు. 2024లో ఖమ్మం ఈస్తటిక్స్ వారి అవార్డును స్వీకరించారు. అదే సంవత్సరం అక్టోబరులో రొట్టె మాకు రేపు పురస్కారం పొందారు. తాజాగా మహాకవి సినారె కళా పీఠం వారి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు.

ఆదివారం ఉదయం హైదరాబాద్ తుర్కయాంజల్ లోని బీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత కవులు నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి , నేటి నిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొననున్నారు. అరుణతో పాటు మరో 12 మందికి కూడా సినారె పురస్కారాలను అందజేయనున్నారు.

# వికలాంగుల సన్నాహా సమావేశ సదస్సుకు హాజరు




**జమ్మికుంట,తెలంగాణ దిశ:** జమ్మికుంట పట్టణంలో వికలాంగుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, మన హుజురాబాద్ కు రానున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని యావత్ పెన్షన్ దారులు అయినటువంటి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు కండరాల క్షీణత పెన్షన్ వారు అందరూ హుజురాబాద్ లో జరుగు సన్నాహా సమావేశా సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గతంలో 2000 ఉన్న పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వృద్ధులకు మహిళలకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పెన్షన్స్ పెంచుతామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని నమ్మబలికారు కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ ఊసేత్తడం లేదు అందులో భాగంగా ఈనెల 7వ తేదీ రోజున హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో జరుగు సన్నాహక సమావేశ సదస్సుకు వృద్ధులు వికలాంగులు బీడీ కార్మికులు వితంతువులు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ అంబాల రాజు మాదిగ, మిలో ఇశ్చార్జి, మిట్టపల్లి రాజేష్.వి హెచ్ పి ఎస్ ఇంచార్జ్ ముత్యాల రంగయ్య, శనిగరపు రమేష్, మార్త కొమురయ్య, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండ్ల నాని మాదిగ పాల్గొనారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట,తెలంగాణ దిశ:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్, అనే గీత కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. దినసరి వృత్తిలో భాగంగా ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్, కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కగా ప్రమాదవ శాత్తు చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులో చికిత్స నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీత కార్మికున్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న, గౌడ్ లు కోరారు...

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్దంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# వర్షాకాలం.. కరెంట్‌తో జరభద్రం..





**గోదావరిఖని,తెలంగాణ దిశ:** ప్రస్తుత వర్షాకాలంలో తరచుగా వర్షాలు కురుస్తున్నాయి.కురుస్తున్న వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందుకే ప్రజానీకం విద్యుత్ వైర్లలో ఎక్కడైనా అస్తవ్యస్తతను గుర్తిస్తే విద్యుత్‌శాఖ అధికారులకు తెలియ జేయాలి. ముందుగా ప్రమాదాన్ని గుర్తించి సమాచారం ఇవ్వటం ద్వారా తగిన జాగ్రత్తలు పాటించి పెను ప్రమాదాల నుంచి రక్షించే అవకాశం ఉంటుంది. తద్వారా పశువులు, ఇతర జంతువులు, మనుషుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టగలుగుతారు. వర్షాకాలంలో ఇంకా ఏయే జాగ్రత్తలు తీసుకోవాలంటే : విద్యుత్ హెవీలైన్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంభాలు, ఇతర విద్యుత్ పరికరాల వద్ద ప్రమాదాలను గుర్తిస్తే సమీపంలోని విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేస్తే వారు స్పందించి సరిచేస్తారు. ఇది ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరుతున్నాం. ఎక్కడికక్కడ వాననీరు చేరడం, బలమైన గాలులకు వైర్లు తెగిపోవటం, గోడలు తడిచిపోవటంతో స్విచ్‌బోర్డులు కూడా షాక్ కొడుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో విద్యుత్‌షాక్ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కొన్ని తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి.

వర్షాకాలం వానలు కురిసే కాలం. ఈ కాలంలో కాలు బయట పెట్టాలంటే అప్రమత్తంగా ఉండాల్సిందే. మరీ ముఖ్యంగా నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే వాన నీటిలో ఎక్కడ మ్యాన్‌హోల్ ఉందో అనే భయం. దాంట్లో పడితే ఇక ప్రాణాలపై ఆశలు వదులు కోవాల్సిందే. వర్షంతోపాటు గాలి కూడా వీస్తే ఇక విద్యుత్ స్థంభాలు విరిగిపోవటం, నేలకూలవాటం జరుగుతుంటాయి. అప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. అలాగే వాన నీటిలో కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుంటాయి. ఆ సమయంలో వాటిని తగిలితే పెనుప్రమాదమే సంభవిస్తుంది. నీటితో పుట్టిన విద్యుత్ కూడా నీటి తడి తగిలితే ప్రాణాంతకంగా మారుతుంది. రాబోయే రెండు నెలల్లో వర్షాలు కురుస్తూనే ఉంటాయి. భారీవర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి ఈ కాలంలోనే సంభవిస్తుంటాయి. ఈదురుగాలులతో కరెంట్ స్థలాల తీగలు తెగిపోతుంటాయి. అలాంటి సమయంలో వర్షాకాలంలో విద్యుత్‌తో చాలా జరభద్రంగా వ్యవహరించాలి.

విద్యుత్‌షాక్‌తో ఇబ్బందులు:విద్యుదాఘాతం శరీరానికి తీవ్రమైన ప్రమాదాలనుకల్గిస్తుంది. రక్తంమండటం, ఒళ్లుకాలిపోవటం, కండ రాల నొప్పులు, రక్తం గడ్డకట్టడం, శరీర భాగాల క్షీణత, గుండెపోటు, శ్వాస ఆడకపోవటంతో స్పృహకోల్పోవటం, శరీరం తీవ్ర డీహైడ్రేషన్‌కు గురెచితుంది. విద్యుదాఘాతంలో మరణానికి ప్రధాన కారణం గుండె పనిచేయక పోవటం. తీవ్రమైన కరెంట్ షాక్ వల్ల గుండె రక్తాన్ని పంప్ చేయలేకపోతుంది. లేదా రక్తం అక్కడ ఆగదు.

వీటిపై శ్రద్ధ అవసరం: ఇంటి గోడలు తడిగా ఉండటం కారణంగా స్విచ్‌బోర్డులో విద్యుత్ ప్రవాహం ఉంటుంది. ఇంట్లో ఎర్తింగ్ వేయకపోతే షాక్ తగులుతుంది.

తడి చేతులతో విద్యుత్‌తీగలు, ఉపకరణాలను తాకడం వల్ల ప్లగ్ లేదా స్విచ్‌బోర్డులో నీరు ఉన్నా షాక్ కొడుతుంది. విద్యుత్ స్తంభం వైర్లు తడిచిపోయిన సమయంలో ఇంటి రెయిలింగ్ దగ్గర ఏదైనా విద్యుత్ తీగ తగిలితే వైర్లకు చెక్ చేసుకోవాలి. వర్షాకాలంలో ముందుగా ఇంట్లో ఉన్న అన్ని స్విచ్‌బోర్డులు, వైర్లను పరీక్షించాలి. ఎక్కడైనా వైరు తెరచివుంటే దాన్ని మూసివేయాలి. పొడి దుస్తులు ధరించండి. మీ చేతులను ఎల్లప్పుడూ పొడిగా ఉంచుకోవాలి. పొడి బూట్లు, చెప్పులు ధరించాలి. విద్యుత్ మీటరు నుంచి ఇంటికి వచ్చే కేబుల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఇంట్లో ఎర్తింగ్ సమస్య ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలి

విద్యుత్ వైర్ల కింద ఇళ్లను నిర్మించరాదు. వైర్ల కింద చెట్లను నాటరాదు. విద్యుత్ లైన్ల దగ్గర బట్టలు ఆరబెట్టడానికి ఇనుప తీగలు కట్టొద్దు. ఐఎస్ఐ మార్కు వైరు, ఇతర ఉత్పత్తులతో హౌస్‌వైరింగ్ చేయించాలి. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే మెయిన్స్ ఆఫ్ చేయాలి. విద్యుత్ ప్రవాహానికి మంటలు అంటుకుంటే దానిపై నీళ్లు చల్లే ప్రయత్నం చేయరాదు. ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వారిని తాకొద్దు. కర్ర సహాయంతో వారిని దూరంగా జరపాలి. ఒట్టి చేతులతో చెప్పులు లేకుండా పవర్ టూల్స్ ఉపయోగించొద్దు. ప్రమాదాల్లేకుండా : వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అస్సలు నిలబడకూడదు. వీలైనంతవరకూ విద్యుత్‌వైర్లకు దూరంగా ఉండాలి. ఎక్కడైనా విద్యుత్ తీగలు కిందకు వంగినట్లుగానీ, రోడ్డుపై పడినట్లుగానీ కనిపిస్తే వాటి వద్దకు వెళ్లకూడదు. ఎవ్వరినీ వెళ్లనీయకూడదు. వీలైనంతవరకు విద్యుత్ వైర్లకు, స్టే వైర్లకు, ట్రాన్సఫార్మర్లకు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి. పశువులు, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి..

రోడ్డుమీదగానీ, నీటిలోని కానీ విద్యుత్ తీగ పడి ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని తొక్కకూడదు. వాటి మీద నుండి వాహనాలు నడపకూడదు.. వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి దృష్టికి తీసుకెళ్లాలి. చెట్ల కొమ్మలపై, వాహనాలపై, భవనాలపై తెగి పడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. గాలులు వీసే మయంలోను..వర్షం కురుసేసమయంలోను విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసుకోవాలి..వెంటనే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలి.. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు నీటి ప్రవాహం అధికంగా నున్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.. ఉరుములు, మెరుపులు వచ్చిన సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గానీ, సెల్ టవర్ల వద్దగానీ, చెట్ల కింద గానీ నిలబడవద్దు.. తడిచిన విద్యుత్ స్థంభాలను, గోడలను తాకరాదు. వాటికి విద్యుత్ ప్రసరణ జరిగితే షాక్ కొట్టే ప్రమాదం. తెగిపడిన, తక్కువ ఎత్తులో ఉన్న తీగలను తాకొద్దు. – మరమ్మతు కోసం విద్యుత్తు సిబ్బందికే సమాచారం ఇవ్వాలి. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లకు విధిగా ఎర్తింగ్ పెట్టుకోవాలి నియంత్రికల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, మరమ్మతులు చేపట్టడం చేయొద్దు. అపార్టుమెంట్ సెల్లార్లలోకి నీరు చేరి విద్యుత్తు తీగలకు తగిలిన, మీటర్ల వరకు చేరుకుంటే విద్యుత్తు సిబ్బందికి సమాచారం ఇవ్వాలి.

## భారీగా పెరిగిన జీఎస్టీ
## సౌత్ లో ఏపీ ఫస్ట్




ముంబై,: ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర ఊు వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళ్లు నమోదయ్యాయి.ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా 14.47శాతం వృద్ధి చెందాయి. ఇది గతేడాది జులై కంటే 10.69 శాతం ఎక్కువ. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టీ వసూళ్లు తగ్గిపోయాయి.. చంద్రబాబు సమీక్షలు కూ?డా నిర్వహించారు. గత రెండు నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. చంద్రబాబు అనుకున్నది సాధించారు.ఈ ఏడాది జులైలో జీఎస్టీ వసూళ్లు బాగా పెరిగాయి.. 2024 జులైతో పోలిస్తే 12.12% ఎక్కువ వసూళ్లు వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14% వృద్ధి కనిపించింది. వస్తువులు, సేవలు ఎక్కువగా కొనడం వల్ల, పన్నుల శాఖ బాగా చూసుకోవడం వల్ల ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. గత జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు ఎక్కువ వచ్చాయి. ఇది 14.47% పెరుగుదల. వాణిజ్య పన్నుల శాఖ ఈ ఫలితాలను విశ్లేషిస్తోంది. రాష్ట్రానికి ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు వచ్చాయి. గతేడాది జులైతో పోలిస్తే ఇది 10.69% ఎక్కువ. అంటే, పన్నుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం బాగా పెరిగిందని చెప్పవచ్చు.పన్ను ఎగవేతలను అరికట్టడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లు మెరుగుపరచడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం వల్ల ఇది సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు అన్నారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లను సరిచేయడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కలిసొచ్చాయని వివరించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని ఆయన తెలిపారు.

# 67 వేల కోట్లకు చేరిన అన్ క్లెయిమ్డ్ మనీ

ముంబై: ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 67 వేల కోట్లు.. చాలా సంవత్సరాలుగా అలా మూలిగి పోతున్నాయి. పట్టించుకునే వారు లేరు. వాటిని తీసుకునేవారూ లేరు. ఇంతకీ ఆ నగదు ఎవరిది అనేది బ్యాంకులు బయట పెట్టడం లేదు. వాటిని తీసుకోవడానికి సంబంధిత వ్యక్తులు ముందుకు రావడం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా సంవత్సరాలుగా ఆ నిధులు అలాగే ఉంటున్నాయి. ఈ బ్యాంకు ఆ బ్యాంకు అని తేడా లేదు.. అన్ని బ్యాంకులలో ఆ నగదు ఉంది. కేవలం ప్రభుత్వ రంగబ్యాంకులు మాత్రమే కాదు.. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనూ దండిగా నగదు నిల్వలు ఉన్నాయి.వాస్తవానికి ఊరు పేరు లేకుండా స్విస్ బ్యాంకులలో నగదు నిల్వలు పోగుపడి ఉండడం మనకు తెలుసు. పైగా అవన్నీ నల్ల దొరలకు సంబంధించిన నగదు నిల్వలు. ఆ నగదు ఎవరికి చెందిందో.. ఎవరు వేశారో స్విస్ బ్యాంకులు చెప్పవు. చెప్పడానికి ఏమాత్రం ఇష్టపడవు. ఎందుకంటే ఆ నగదు వల్ల స్విస్ దేశానికి దండిగా లాభం ఉంటుంది. పైగా ఆ నగదుతో ఆ బ్యాంకులు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఇదంతా బయటకు తెలిసిన వ్యవహారమే. అయితే మనదేశంలో మాత్రం అలా కుదరదు. కాకపోతే భారీగా నగదు నిల్వలు నిర్వహిస్తున్న వ్యక్తులకు వివరాలను బయటకు చెప్పడానికి మన దేశ బ్యాంకులో ఒప్పుకోవు. కాకపోతే వేలకోట్ల నగదు నిల్వలు మనదేశంలో కొంతమంది వ్యక్తులకు మాత్రమే ఉంటాయి. ఆ నగదు మీద వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయి. ఆ నగదు ఎలా వచ్చింది? ఏ రూపంలో స్వీకరించారు? దానికి సంబంధించిన ఆధారాలను బ్యాంకుకు ఎప్పుడు ఒకప్పుడు సంబంధిత వ్యక్తులు సమర్పించే ఉంటారు. సమర్పిస్తూనే ఉంటారు.. ఒకవేళ ఆ వ్యక్తులు ఏవైనా అనధికారికంగా.. అసాధారణమైన కార్యకలాపాలకు పాల్పడితే ఆ ఖాతాలను నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది.పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330 కోట్లు ఉన్నాయి. ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని అన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏమైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి

# రాష్ట్ర అధ్యక్షుల పర్యటన నేపథ్యంలో గోదావరిఖనిలో బీజేపీ సమీక్షా సమావేశం...!

**గోదావరిఖని,తెలంగాణ దిశ:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని, సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈరోజు గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలో ఉన్న బీజేపీ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమీక్షా సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రాష్ట్ర స్థాయి నాయకుల పర్యటనను విజయవంతం చెయ్యాలని కోరారు.. అందుకే ప్రతి బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు రావాలి" అని తెలిపారు.అలాగే, ఈ పర్యటనను విజయవంతం చేయడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరో మెట్టు ఎక్కించేందుకు ఇది ఓ గొప్ప అవకాశమని వారు పేర్కొన్నారు...నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ....

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఐత పవన్, బోడకుంటి సుభాష్, ఉరగొండఅపర్ణ,గుండ బోయిన భూమన్న మాజీ మండల అధ్యక్షులు కోదూరి రమేష్ మరియు సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ,తోట కుమారస్వామి,తడగొండ నరసన్న,మచ్చ విశ్వాస్,ఈదునూరి చిరంజీవి,సిలువేరు అంజి,గర్వందుల అభి,అందె రాజకుమార్ చారి,జక్కన బాలు,సిలారపు కళ్యాణ్,సంతోష్, బంగారి శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## ఆ ఊరిలో అందరూ సర్పంచులేనట..



**మహబూబాబాద్,తెలంగాణ దిశ:** మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లి గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి, మరోవైపు ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుండి కూడా అందరూ సర్పంచ్ పదవికి పోటీకి సిద్ధపడుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.. .మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న కంబాలపల్లిలో రాజకీయ నాయకులకు కొదవ లేదు. అధికార ప్రతిపక్షాలలో ఇరువైపు తలలుపండిన నేతలు ఉన్నారు కానీ పార్టీలు ఏ అభ్యర్థికి సర్పంచు పదవికి నామినేషన్ పత్రాలు ఇవ్వడం జరుగుతుందోనని చర్చనీయాంశమైంది.ఇంతకి విషయం ఏమిటంటే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ కి పోటీ చేసేవారే కరువయ్యారట ఎవ్వరిని పలకరించిన సర్పంచుకైతే ఒకే కానీ ఎంపీటీసీ కి ఐతే పోటీ చేయను అంటున్నారట. ఇంకా నిన్న , మొన్న రాజకీయాల్లోకి వచ్చిన యువత ఒక అడుగు ముందుకు వేసి ఖర్చు ఎంతైనా పర్లేదు కానీ సర్పంచ్ పదవికి పోటీకి సిద్ధం అంటున్నారట. మరి అందరూ సర్పంచులైతే ఎంపీటీసీ పదవులకి పోటీ చేసేవారే లేరా హ ఊరిలో అనుకుంటున్నారట కంబాలపల్లి గ్రామవాసులు..

## ములుగుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**చుంచుపల్లి,తెలంగాణ దిశ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ములుగుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత, కొత్తగూ డెం బాబు క్యాంపునకు చెందిన సందీప్ బ్యాగులు పంపిణీచేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని కోరారు. దాతలు మరింత మంది ముం దుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాము, ఉపాధ్యాయులు వెంకటమ్మ, బాలు, గ్రామస్తులు నరేశ్, లక్ష్మణ్, చంటి, వరప్రసాద్, సీఆర్పీ రవీందర్, మధు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కొత్తగూడెం,తెలంగాణ దిశ:** చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, హైదరాబాద్‌లోని శంకర్ శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సేవా సంఘం సభ్యుడు రేఖ రాజశేఖర్ తెలిపారు. కూలీలైన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని రైతు బజార్ పోచమ్మ తల్లి గుడి వద్ద ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం కొనసాగనున్నట్లు వెల్లడించారు.

# గోవిందాపురం రైల్వే గేట్ వద్ద ప్రజల పడిగాపులు



**బోనకల్లు,తెలంగాణ దిశ:** నిమిషాల వ్యవధిలో రైల్వే గేట్ మూసివేస్తుండడంతో ప్రజలు నానా అవస్థలు, రైల్వే గేట్ వద్ద పడిగాపులు కాయాల్సి పరిస్థితి ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని గోవిందాపురం గ్రామం వద్ద నెలకొంది. విజయవాడ – కాజీపేట ప్రధాన రైల్వే మార్గంలో మూడో లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రైల్వే గేటు సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరైంది. కానీ నిర్మాణ పనులు మాత్రం చేపట్ట పోవడంతో ఈ ప్రాంత ప్రజలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూడో లైన్ నిర్మాణ పనులు జరుగుతుండడంతో పాటు ఈ మార్గంలో ప్రతి 10 నిమిషాలకు ఒక ట్రైన్ ఏదో ఒక లైన్ పై వెళ్తుంటుంది. ఈ కారణంగా గ్రామ స అంతేకాకుండా స్కూల్ పిల్లలు సైతం గంటల తరబడి రైల్వే గేటు వద్ద పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఏర్పడింది. గత రెండేళ్ల నుంచి ఈ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించాలంటే మరో మార్గం లేక గేటు వద్దనే వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. అత్యవసర సమయంలో ఎటు వెళ్లాలన్న మరో మార్గం లేక ఈ గేట్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు త్వరతిగతిన మూడో లైన్ నిర్మాణ పనులు ముగించి, నూతనంగా మంజూరైన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని ఇక్కడి ప్రాంత వాసులు కోరుతున్నారు.

# ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రొటీన్ కేవలం కండరాల నిర్మాణానికి మాత్రమే తోడ్పడదు. శరీరంలోని ప్రతి కణం, కణజాలం, అవయువాల పనితీరుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కండరాల బలహీనత:** ఈ కండరాల బలహీనత అనేది ప్రొటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

**రోగనిరోధక వ్యవస్థ బలహీనం:** మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

**జుట్టు సమస్యలు:** జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం,విపరీతంగా రాలిపోవడంలాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారిపోయే అవకాశం ఉంది.

**చర్మ సమస్యలు:** ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

**గోర్లు పెలుసుబారడం:** చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసుగామారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి.

**ఎడీమా (వాపు):** ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణజాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ఫలితంగా ద్రవం కణజాలాలలో పేరుకుపోయి కాళ్లు, చీలమండలు, పాదాలు, చేతుల్లో వాపు వస్తుంది.

**బలహీన ఎముకలు:** ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కాల్షియం శోషణ, ఎముకల సాంద్రతకు సాయపడుతుంది. తగినంత ప్రొటీన్ లేకపోతే ఎముకలు బలహీనపడి వాటిలో పగుళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.

**బరువు పెరగడం:** ప్రొటీన్ శరీరానికి సంతృప్తిని పెంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ తక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉంటుంది. దాంతో అతిగా తింటాం. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

**శక్తి హీనత:** ప్రొటీన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి.

**ఎంత ప్రొటీన్ అవసరం..?:** ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అయితే నిత్యం వ్యాయామం చేసేవారికి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వృద్ధులకు, కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రొటీన్ అవసరం కొంత ఎక్కువగా ఉంటుంది.**ప్రొటీన్ రిచ్ ఫుడ్స్:** మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

## పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా హౌస్ వేడుకలు



**కరీంనగర్,తెలంగాణ దిశ:**స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్‌స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్‌డాఎంఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం,అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్,ఆర్యభట్ట, సి.వి.రామన్,చాణక్య గృహాలుగా విభజించి,ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డాఎం ఈ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాఎం ఈ.ప్రసాదరావుమాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహదపడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ , సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన , వి.యు.యం.ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ. టీ లు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ

**పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖీలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్**



**కరీంనగర్,తెలంగాణ దిశ:**మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్‌లోపోస్టర్ విడుదల చేసారు. అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాల ను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబంధాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్రమంత్రి కొనియాడారు. అనుబందాలనుగుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిబోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమం లో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# యువతలో గుండెపోటులు ఎందుకు..



ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి?ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గామనోళు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడా నికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతు న్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

# విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అప్రమత్తతో ఉండాలి

**– షీటీం ఇంచార్జి ఎస్ ఐ లావణ్య**




**పెద్దపల్లి,తెలంగాణ దిశ:**రామగుండం సిపి ఆదేశాల మేరకు పెద్దపెల్లిలోని హోలీ ఫైత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు షీ టీం సభ్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రుల కు చెప్పాలని అన్నారు. వాటి నుంచి ఎలా బయట పడాలో అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా పని చేస్తున్నాదన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, స్నేహలత, సురేష్, హెడ్ మాస్టర్ జార్జ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులకు వ్యవసాయం పనుల్లో అవగాహన



**గోదావరిఖని,తెలంగాణ దిశ:**స్థానిక కృష్ణవేణి పాఠశాల (అడ్డగుంట పల్లి) మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో పాఠశాల విద్యార్థులలో వ్యవసాయంపై అవగాహన పెంచే లక్ష్యంతో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మేడిపల్లి సెంటర్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రానికి వీక్షించి నారు నాటు ప్రక్రియను ప్రత్యక్షంగా చూడడం జరిగినది. రైతుల సహకారంతో విద్యార్థులు నారు నాటే ప్రక్రియలో స్వయంగా పాల్గొనడం ద్వారా వ్యవసాయ పద్ధతులపై నిజమైన అవగాహన పొందారు మరియు గ్రామీణ జీవనశైలి, ప్రకృతి సమీక్ష, సంప్రదాయ పద్ధతులపై పిల్లలు ఆసక్తికరంగా గమనించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు సమర్ధవంతంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి గ్రామీణ మూల్యాలను అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

## పొద్దంతా షూ వద్దు!



కాలికి దెబ్బలు తగలకుండా రక్షణగా ఉండే బూట్లు ధరిస్తారు. ఫ్యాషనబుల్‌గా రకరకాల షూ వేసుకుంటారు. కారణం ఏదైనా పొద్దంతా బూట్లు ధరించి ఉండటం మంచిది కాదన్నది వైద్యుల మాట. బూట్లు వేసుకున్నప్పుడు పాదం ఒకే భంగిమలో ఉంటుంది. దీనివల్ల కండరాలు, కీళ్లపై ఒత్తిడి పడుతుంది. వాటి కదలికలపై నియంత్రణ ఏర్పడుతుంది. ఇది కీళ్ల అమరికపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రక్త ప్రసరణ సమస్యలు వస్తాయి. మనదేశ వాతావరణంలో చెమట ఎక్కువగా పడుతుంది. అలాంటప్పుడు ఎక్కువ సమయం షూస్ ధరించడం వల్ల ఫంగస్, బ్యాక్టీరియా పెరిగి ఇన్‌ఫెక్షన్లు కలిగే ప్రమాదం ఉంది. అందుకే, అవసరం మేరకే షూ ధరించడం మంచిదని సలహా ఇస్తున్నారు.

# కాన్సర్ ఆసుపత్రి కి భూమి పూజ

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బాలకృష్ణ**

**అమరావతి,తెలంగాణ దిశ:** మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని సినీనటులు నందమూరి బాలకృష్ణ చెప్పారు. అమరావతిలో ఈనెల 13న బసవతారకం కాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూజ చేయనున్నారు. ఆ ఏర్పాట్లను నందమూరి బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వర రావు పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్ లను సి ఆర్ డి అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు.

మొత్తం 21 ఎకరాలలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ చెప్పారు.

మూడు దశలలో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలయ్య బాబు స్పష్టం చేశారు. హిందూపురంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టునున్నట్లు బాలకృష్ణ చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతరాష్ట్ర రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

# సినిమా..

## సమంత వేలికి కనిపించిన స్పెషల్ రింగ్..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం సినిమాల్లో బిజీగా లేకపోయినా, ఆమె గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు పంచుకుంటూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అయితే ఆమె దర్శకుడు రాజ్ నిడమోరు తో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు కొన్నాళ్లుగా నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరూ ఇటీవల అమెరికా వెకేషన్‌కు కలిసి వెళ్లినట్టు వార్తలు వచ్చాయి. అలాగే ఇటీవల ఒకే కారులో వీరిద్దరూ కనిపించడంతో ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందనే ప్రచారం ఊపందుకుంది.

అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫొటో ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసింది. ఆ ఫొటోలో ఆమె ఒంటరిగా ఓ కేఫేలో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించింది. కానీ ఆ ఫొటోలో అసలు హైలైట్ ఆమె చేతి వేలిపై ఉన్న ఓ ప్రత్యేకమైన రింగ్. ఈ రింగ్ ఓవల్ షేప్‌లో ఉండగా, ఆ రింగ్‌పైన స్టోన్ చుట్టూ డైమండ్లు అలంకరించి ఉన్నాయి. డిజైన్ చక్కగా ఉండడంతో పాటు లైటింగ్‌లో మెరుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో ఎప్పుడు కూడా ఆమె చేతికి ఇలాంటి ప్రత్యేకమైన రింగ్ కనిపించలేదు. ఇది చూస్తే చాలామందికి ఒక డౌట్ వస్తుంది. ఈ రింగ్ రాజ్ నిడమోరు ఇచ్చిందా?

అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇది ఎంగేజ్‌మెంట్ రింగ్ అని కూడా కొందరు కామెంట్ చేస్తున్నారు. రాజ్–డీకే డైరెక్ట్ చేసిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటాడెల్: హనీ బన్నీ వంటి వెబ్‌సిరీస్‌లలో సమంత ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పుడు నుంచే రాజ్‌తో ఆమె స్నేహం మొదలై, ఆ సంబంధం నెమ్మదిగా ప్రేమగా మారిందన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల సమంత నిర్మించిన శుభం సినిమాకు రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేయడం కూడా ఈ సంబంధాన్ని బలపరచినట్టు అంటున్నారు.అయితే ఇప్పటివ రకు ఈ రూమర్లపై న సమంత గానీ, రాజ్ గానీ స్పందించింది లేదు. కాని రోజుకొక కొత్త పుకారు మాత్రం నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది.

## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్..



దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980%–%90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్టను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు.

ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించను న్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వీరమల్లు గాయాలని ఓజీ తుడిచేస్తుందా..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీగా ఉండడంతో ఆయన సినిమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు. బ్రో చిత్రం తర్వాత మళ్లీ హరిహర వీరమల్లు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిత్రానికి భారీ ఎత్తున ప్రమోషన్స్ చేపట్టారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం పలు ఇంటర్వ్యూలు ఇచ్చాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో సందడి చేశాడు. అయిన మూవీ రిలీజ్ అయ్యాక చిత్రం నిరాశ కలిగించింది. వీఎఫ్ఎక్స్ లో చేసిన మార్పులు కూడా సినిమాను నిలబెట్టలేకపోయాయి. ఫ్లాప్ టాక్ నుంచి బయటపడటానికి పవన్ కెరీర్‌లో మరో రీఎంట్రీలా ఓజీ కనిపిస్తోంది. ఓజీ – పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ఎట్టకేలకు రంగంలోకి దిగుతోంది. మొదటి నుంచీ భారీ అంచనాల మధ్య దూసుకెళ్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్ ఆగస్ట్ 2 నుండి మొదలు కానున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కంపోజ్ చేసిన తొలి సింగిల్ అదే టైటిల్ సాంగ్ కావడం విశేషం. ఈ పాటకు ప్రత్యేకమైన హైపే ఉంది. 'ఖుషి'లోని "ఏ మేరా జహా" పాటలా ఇందులో ఇంగ్లిష్ లిరిక్స్ కూడా మిక్స్ చేసినట్టు సమాచారం. గతంలో 'తమ్ముడు'లో రమణ గోగుల కంపోజ్ చేసిన "లుక్ అట్ మై ఫేస్ ఇన్ ద మిర్రర్" తరహాలో ఓ మోడర్న్ వైబ్ అందించనున్నారని తాజా లీక్స్ చెబుతున్నాయి. సంగీతం, లిరిక్స్ నెక్స్ట్ స్టేజ్‌లో ఉంటాయని టాక్. ఇక హరిహర వీరమల్లు వల్ల నిరాశ చెందిన పవన్ ఫ్యాన్స్ ఓజీపై మరింత ఆశలు పెట్టుకున్నారు. ఊహించిన ఫలితం హరిహర వీరమల్లుతో రాలేదన్న భాద వారిలో ఉంది. అయితే సెప్టెంబర్ 25న ఓజీ సినిమా థియేటర్లలోకి రావడం ఖాయమని డివివి ఎంటర్టైన్‌మెంట్స్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఏ పరిస్థితిలోనూ వెనక్కు తగ్గమన్న సంకేతాలు కూడా ఇస్తుంది. ఈ సినిమా ఫ్యాన్స్ జోష్‌ని తప్పక పెంచుతుందని అంటున్నారు . ఇప్పటికే చాలా ఏరియాల్లో ఓజీ డిస్ట్రిబ్యూషన్ హక్కుల కోసం టాప్ బయ్యర్లు పోటీ పడుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో దానయ్య నిర్ణయం తీసుకోలేదట. సాంగ్ రిలీజ్ తర్వాత మార్కెట్ ట్రెండ్ బట్టి నిర్ణయం తీసుకోవాలన్నది ఆయన స్ట్రాటజీ. రిలీజ్ కి ఇంకా 54 రోజులు మాత్రమే ఉండటంతో డివివి టీమ్ ప్రమోషన్లతో సోషల్ మీడియాను ఊపేస్తూ, హైప్ పెంచే పనిలో బిజీగా మారనుంది.

## ఏది ఏమైన నేను అతన్నే పెళ్లి చేసుకుంటా..



20 ఏళ్లుగా దక్షిణాది సినీ పరిశ్రమలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న అగ్రహీరోయిన్ అనుష్క శెట్టి ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతోంది. అనుష్క తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన చాలా మంది హీరోయిన్‌లు ఇప్పటికే పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలోకి అడుగుపెట్టినప్పటికీ, స్వీటి మాత్రం తనకు నచ్చిన దారిలో సాగుతూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. 2005లో నాగార్జున హీరోగా నటించిన 'సూపర్' సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేసిన అనుష్క, తన అందంతో, అభినయంతో తక్కువ సమయంలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. క్లాస్, మాస్ తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. స్టార్ హీరోలందరితో కలిసి హిట్టైన సినిమాలు చేసింది. 'బాహుబలి' అనంతరం ఆమెకు పాన్–ఇండియా క్రేజ్ వచ్చింది. అదే సమయంలో సహనటుడు ప్రభాస్‌తో అనుష్క డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు మొదలయ్యాయి. వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ విషయాలను అనుష్క, ప్రభాస్ ఇద్దరూ ఖండించారు. ఆ తరువాత ఓ ప్రముఖ వ్యాపారవేత్తతో కూడా అనుష్క పెళ్లి వార్తలు చక్కర్లు కొట్టాయి. అవి కూడా చివరికి వదంతులేనని తేలిపోయాయి. తాజా ఇంటర్వ్యూలో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది అనుష్క. ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బాహుబలి విడుదలైన తర్వాత నాపై పెళ్లి ఒత్తిడి ఎక్కువైంది. కుటుంబ సభ్యులే కాదు, మీడియా నుంచి కూడా ఇదే ప్రశ్న వస్తోంది. నాకు పెళ్లిపై పూర్తి నమ్మకం ఉంది. సరైన వ్యక్తి, సరైన సమయం వచ్చినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ప్రేమ లేకుండా పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదు. నేను ప్రేమించే వ్యక్తినే వివాహం చేసుకుంటాను. నా తల్లిదండ్రులు ఈ విషయంలో నాకు మద్దతుగా ఉన్నారు అని చెప్పింది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తిని మాత్రం పెళ్లి చేసుకోను అని అనుష్క తేల్చి చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె భవిష్యత్తు జీవిత భాగస్వామి ఇండస్ట్రీ వ్యక్తి కాదనే క్లారిటీ వచ్చింది. కాగా, రవి తేజ, నాగార్జున, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్ సినిమాలు చేసిన అనుష్క, ఇటీవల సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. ఈ విరామం ఆమె వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలకు దారితీసింది. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటి' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రంపై మంచి అంచనాలున్నాయి. విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

## జాతీయ అవార్డ్ గ్రహీతలకి శుభాకాంక్షలు తెలియజేసిన చిరు..



తెలుగు సినిమాలు సత్తా చాటాయి. తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను–మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215